అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 27 మార్చి 2024 పేజీలు : 04




సూర్య ప్రభ చంద్రప్రభ వాహనంపై దర్శనమిస్తున్న నరసింహుడు

# సూర్య, చంద్ర ప్రభలపై శ్రీవారు

**కదిరి, మార్చి 26 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారు సూర్య, చంద్రప్రభ వాహనాలపై విహరించారు. ఉదయం సూర్యప్రభ వాహనంపై తిరువీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. సంధ్య సమయంలో చంద్రప్రభపై విహరించారు. పగటికి అధిపతి సూర్యుడు, రేయికి రాజు చంద్రుడు రేయింబవళ్లూ కాల దీలాలని, వాటితోపాటు సమస్థ విశ్వానికి తానే అధిపతినని చాటి చెప్పే విధంగా లక్ష్మినరసింహుడు సూర్యప్రభ, చంద్రప్రభలపై దర్శనమిచ్చారు. ఉదయం నిత్య పూజ హోమం నిర్వహించి విద్యుత్ దీపాలు, రంగురంగు పూలతో అలంకరించిన వాహనాలను అధిరోహించిన శ్రీవారిని దర్శించుకోవడానికి అశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. శ్రీవారి ఉత్సవానికి ముందు భాగంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

### నేడు మోహిని ఉత్సవం :

నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం శ్రీవారు మోహిని అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ ఉత్సవాన్ని చూడటానికి తండోప తండాలుగా తరలి వస్తారు. స్వామివారి వెనుకభాగంలో ఉన్న వాలు జడ ఉత్సవం ప్రత్యేకం. కదిరి మల్లెలు ఈ ఉత్సవంలో గమగమలాడనున్నాయి.




# రాప్తాడు ప్రజాగళం సభను విజయవంతం చేయండి

**- పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు**
**- ఈనెల 28న రాప్తాడుకు రానున్న చంద్రబాబు**
**- ఉదయం బస్టాండ్ సర్కిల్‌లో రోడ్ షో.. పబ్లిక్ మీటింగ్**
**- ఏర్పాట్లను పరిశీలించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్**




సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

**రాప్తాడు, మార్చి 26 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో జరగనున్న ప్రజాగళం సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. ఈ నెల 28న ఉదయం 10 గంటలకు జరగనున్న ఈ సభకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు రానున్నారు. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ముఖ్యులు పరిశీలించారు. చంద్రబాబు నిర్వహించనున్న రోడ్ షో, పబ్లిక్ మీటింగ్‌కు సంబంధించిన అంశాల గురించి చర్చించారు. అనంతరం తన క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో పరిటాల సునీత సమావేశమయ్యారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నియో జకవర్గానికి వస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అన్ని మండలాల నుంచి జనం వచ్చేలా నాయకులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఈ నెల 28వ తేది ఉదయం 10 గంటలకు చంద్రబాబు రాప్తాడు బస్టాండ్ సర్కిల్‌లో రోడ్ షో, పబ్లిక్ మీటింగ్ ఉంటుందన్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున జనం హాజరవుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు ఎక్కడికి వెళ్లినా, ప్రజా స్పందన భారీగా ఉందన్నారు. ఈ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని అన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు. అందుకే ఆయన సభలకు భారీ స్పందన వస్తోందన్నారు. రాప్తాడులో కూడా అన్ని ప్రాంతాల కంటే ఎక్కువగా జనం తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# గోనుగుంట్లకు అనుకూలంగా ధర్మవరంలో భారీ ర్యాలీ

**- టిక్కెట్ రాకుండా వైసిపి, టిడిపి నాయకుల కుటిలయత్నం : సంఘీభావ ర్యాలీలో పలువురి ఆరోపణలు**

**ధర్మవరం టౌన్, మార్చి 26 ప్రభాతవార్త**

స్థానిక బిజెపి నేత గోనుగుంట్ల సూర్యనారాయణకు ధర్మవరం టిక్కెట్ రాకుండా చేసేందుకు స్థానిక వైసిపి, టిడిపి నాయకులు కుట్ర పన్నారని పలువురు గోనుగుంట్ల అనుచరులు, బిజెపి నాయకులు ఆరోపించారు. పొత్తులో భాగంగా ధర్మవరం స్థానాన్ని బిజెపికి కేటాయించిన విషయం తెలిసిందే. పోటీలేని ఏకైక నాయకుడు గోనుగుంట్ల సూర్యనారాయణకే టిక్కెట్ ఖాయమని అందరూ భావిస్తున్న నేపద్యంలో అనూహ్యంగా స్థానికేతరుని పేరు తెరమీదకు రావడంతో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు అబ్బురపోయారు. ఈ విషయం అనంతపురం ఉమ్మడి జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీన్ని జీర్ణించుకోలేని జనం గోనుగుంట్లకు సంఘీభావం ప్రకటించేందుకు మంగళవారం పట్టణంలో పెద్దఎత్తున ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గోనుగుంట్లకు జరిగిన అన్యాయాన్ని దుయ్యబట్టారు. గోనుగుంట్లకు టిక్కెట్ రాకుండా చేయడంలో వారి కుయుక్తులు బహిర్గతం అయ్యాయని ఆరోపించారు. ఎంఎల్‌ఏగా గోనుగుంట్ల సూర్యనారాయణ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషిని ప్రజలు గుర్తుపెట్టుకుని, గోనుగుంట్ల రాకకోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గోనుగుంట్ల పోటీలో ఉంటే తమ విజయం అసాధ్యమని భావించిన వైసిపి ఇలాంటి పన్నాగం పన్నిందని వారు విమర్శించారు. నియోజకవర్గంలో ఘనమైన గోనుగుంట్ల గ్రాఫ్ చూసి బెంబేలెత్తిన అధికారపార్టీ మరొక పార్టీ సాయంతో చౌకబారు కుట్రలు పన్నారని వాపోయారు. బిజెపి టిక్కెట్‌పై పోటీ చేసే సత్యకుమార్ విజయం కోసం పనిచేసే టిడిపి అదే టిక్కెట్‌పై పోటీచేసే గోనుగుంట్లకు వ్యతిరేకంగా పనిచేయడం ఏమిటని వారు నిలదీశారు. కష్టపడే మనస్థత్వం, ఆదుకునే గుణం, మంచి చేయాలన్న తపన ఉన్న గోనుగుంట్ల ధర్మవరం ప్రజలకు చిరపరిచితుడని తెలిపారు. నియోజకవర్గంలో అత్యధిక ప్రజాదరణ ఉందన్న సర్వే రిపోర్టులను పరిశీలించి గోనుగుంట్లకు టిక్కెట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గోనుగుంట్లకు టిక్కెట్ ఇవ్వకపోతే నియోజకవర్గ ప్రజలందరి మనోభావాలను దెబ్బ తీసినట్లేనన్నారు.

### భారీ ర్యాలీ:

ధర్మవరం బిజెపి టిక్కెట్‌కు గోనుగుంట్ల సూర్యనారాయణకు బదులుగా మరొకరి పేరు వినపడడంతో నియోజకవర్గ ప్రజలు విశేషంగా స్పందించారు. తమ అభిమాన నాయకునికి మద్దతు తెలిపే క్రమంలో మంగళవారం పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. వాహనాలు ఏర్పాటు చేయకున్నా స్వచ్ఛందంగా జనం హాజరై తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

ధర్మవరం పట్టణంలో ర్యాలీ దృశ్యం



ముఖ్యంగా పట్టణంలోని మహిళలతో పాటు తటస్తులు అధిక శాతం రావడం విశేషం. స్థానిక మారుతీ రాఘవేంద్రస్వామి ఆలయం నుండి గాంధీనగర్ సర్కిల్, ఎన్‌టిఆర్ సర్కిల్, అంజుమన్ సర్కిల్, కళాజ్యోతి, కాలేజి సర్కిల్‌ల మీదుగా ఆర్‌టిసి బస్టాండు వరకూ ర్యాలీ జరిగింది. దాదాపు నాలుగు వేలకుపైగా వచ్చిన జనంతో పట్టణంలోని ప్రధాన వీధులు కిక్కిరిసి పోయాయి. బిజెపి జెండాలు, కండువాలతో వీధులు కాషాయమయం అయ్యాయి. ఈ సందర్భంగా జనం చేసిన సంఘీభావ నినాదాలు మిన్నంటాయి. ధర్మవరంకు తగిన నాయకుడు సూరీనే నంటూ నినదించారు. అక్కడ మోదీ, ఇక్కడ సూరీ రావాలని బిగ్గరగా నినదించారు. గోనుగుంట్లను మినహా ఏ ఒక్కరినీ బిజెపి అభ్యర్థిగా ఒప్పుకునేదిలేదని బిజెపి కార్యకర్తలు బిజెపి అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. గోనుగుంట్లకు టిక్కెట్ రాలేదన్న వార్తతో జనంలో ఆవేదన పెళ్ళుభికింది.

# వైవిఆర్ వర్సెస్ గుమ్మనూరు



ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం

**- కబ్జాదారులు మీరంటే మీరని పరస్పర ఆరోపణలు**
**- టిడిపి అభ్యర్థిని ప్రకటించకముందే వేడెక్కిన రాజకీయం**

**గుంతకల్లు, మార్చి 26 ప్రభాతవార్త**

గుంతకల్లు నియోజకవర్గంలో ఎన్నికల వేడి మొదలైంది. టిడిపి అభ్యర్థిని ప్రకటించకముందే వైవిఆర్, గుమ్మనూరు బంధువులు పరస్పర విమర్శలు గుప్పించుకుంటున్నారు. భూకబ్జాదారులు మీరంటే మీరని మాటల యుద్ధానికి తెరలేపారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పట్టణంలోని సత్యనారాయణపేటలో ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంతకల్లులో కొంత మంది ఇళ్లు అద్దెకు తీసుకున్నారని ఇంటితో పాటు స్థలాన్ని కూడా కబ్జా చేస్తారని గుమ్మనూరు బ్రదర్స్‌ను ఉద్దేశించి పరోక్షవ్యాఖ్యలు చేశారు. వీటిపై మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు ఆలూరు మార్కెట్‌యార్డుచైర్మన్ గుమ్మనూరు నారాయణ ఘాటుగా స్పందించారు. పట్టణానికి చెందిన ఓ వైకాపా యువనాయకుని పేరుమీద ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూపు వేదికగా ఎమ్మెల్యే, ఆయన అనుచరులపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యే కబ్జాల వెంకటరామిరెడ్డి తనకు అంటున్న బురదను గుమ్మనూరు జయరాంకు అంటించాలని ప్రయత్నం చేస్తున్నారంటూ మాటల దాడి మొదలు పెట్టాడు. గత ఐదేళ్లుగా ఎమ్మెల్యే, ఆయన అనుచరులు ఎన్ని ప్రభుత్వ భూములను కబ్జా చేశారో వివరాలతో బయటపెట్టే రోజులు దగ్గరలో వున్నాయని చెప్పుకొచ్చారు. పట్టణ నడిబొడ్డున పేకాట ఆడుతూ పట్టుబడింది మీ పార్టీ కౌన్సిలర్, మీ అనుచరులు కాదా అని ప్రశ్నించారు. పామిడి పట్టణంలో ఇసుక దందాతో పాటు గుంతకల్లులో మున్సిపల్ అధికారులను అడ్డుపెట్టుకుని చేసిన అవినీతి భాగోతాన్ని బయటపెడతామని హెచ్చరించారు. జయరాం గుంతకల్లులో పోటీ చేస్తే తాను ఓడిపోతాననే భయంతోనే ఎమ్మెల్యే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. అయితే ఈ వ్యాఖ్యలను ఎమ్మెల్యే అనుచరులు తీవ్రంగా ఖండించారు. భీమిరెడ్డి కుటుంబానికి ఓ చరిత్ర వుందని ఎలాంటి అవినీతి మరక వారి కుటుంబానికి లేదని అలాంటి వారిపై గుమ్మనూరు నారాయణ స్థాయికి మించి మాట్లాడితే సహించేదిలేదన్నారు. ఎన్నికలకు 50 రోజులు ముందే ఎమ్మెల్యే వర్సెస్ గుమ్మనూరు మధ్య మాటల యుద్ధం మొదలైందని గుంతకల్లు టిడిపి టికెట్ గుమ్మనూరుకు కేటాయిస్తే నియోజకవర్గం రాజకీయ వాతావారణం మరింత వేడెక్కడం ఖాయమని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# రఘువీరారెడ్డి తరహాలో కళ్యాణదుర్గాన్ని అభివృద్ధి చేస్తా

**- 114 చెరువులకు సాగునీరు-ఇంటింటికీ తాగునీరు - శెట్టూరు రోడ్ షోలో టిడిపి అభ్యర్థి అమిలినేని హామీల ప్రకటన**



అమిలినేనికి ప్రజలు ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లాలోనే అత్యంత వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని గతంలో నీలకంఠాపురం రఘువీరారెడ్డి అభివృద్ధి చేసిన తరహాలోనే తాను కూడా కళ్యాణదుర్గం సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తామని, కరువుపీడిత ప్రాంతంగా ఉన్న కళ్యాణదుర్గం ప్రాంత రైతులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న 114 చెరువులకు సాగునీటి కలను సాకారం చేస్తామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూడా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తామని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు హామీలను ప్రకటించారు. కళ్యాణదుర్గం ప్రాంతంలో నీటి కొరత అధికంగా ఉందని, తెలుగింటి ఆడపడచులు బిందెలెత్తుకుని గడపదాటి బయటకు రాకుండా ప్రతి ఇంటికి తాగునీరు అందజేసేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని శెట్టూరు మండలంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజలు గ్రామ, గ్రామాన ఘనస్వాగతం పలికారు. గజమాలతో సత్కరించి మంగళహారుతులిచ్చారు. ఈ సందర్భంగా రోడ్‌షోలో ప్రసంగిస్తూ కళ్యాణదుర్గం ప్రాంతంలో పంటలు పండక పోవడంతో రైతులు, రైతు కూలీలు వలసలు పోతున్నారని, జీడిపల్లి నుండి 114 చెరువులకు సాగునీరు అందించడం ద్వారా కళ్యాణదుర్గం కరువుకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామన్నారు. యువతకు కూడా ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. కళ్యాణదుర్గం ప్రాంతంలో మిగతా 3లో..

# భారీగా బంగారం స్వాధీనం

**- ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ బంగారమేనా ?**

**చిలమత్తూరు, మార్చి 26 ప్రభాతవార్త**

మండలంలోని కొడికొండ చెక్‌పోస్టు వద్ద పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో భాగంగా ప్రముఖ జ్యువెలరీ సంస్థలకు చెందిన దాదాపు 80 కోట్ల రూపాయల విలువ చేసే బంగారు, వజ్రాలు, ఆభరణాలు పట్టుబడినట్లు సమాచారం. అయితే వారు అందుకు సంబంధించిన పత్రాలు చూపినట్లు కమర్షియల్ ట్యాక్స్ అధికారులు తెలిపారు. అయితే వారు చూపిన పత్రాలు, ఆభరణాలను సరిచూసిన తరువాత అవి సరిగ్గా వున్నాయా లేదా తెలుస్తుందని అయితే వాహనం డోరును అధికారులు తెరవలేదు. ఉదయంన పట్టుబడిన వాహనాన్ని చీకటి పడే వరకు చిలమత్తూరు పోలీసుస్టేషన్‌లోనే వుంచుకున్నారు. ఆ తరువాత వివరణ అడుగగా పుట్టపర్తి లేదా అనంతపురం ట్రెజరీలకు పంపి ఆభరణాలు కాగితాలను సరిచూస్తారని తెలిపారు. అయితే ఉదయం నుండి సాయంత్రం వరకు స్టేషన్‌లో ఎందుకు వుంచుకున్నారంటే సమాధానం రాకపోయింది. తాయిలాల్లో భాగంగా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు బంగారు కానుక తరలి'స్తున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా ట్రెజరీకి చేరి అధికారులు స్పష్టం చేస్తేనే అసలు విషయం బయటపడనుంది. తొలుత జెసి, రిటర్నింగ్ అధికారి అభిషేక్‌కుమార్ పరిశీలన చేసి వెళ్లగా అనంతరం పరిశీలనలో భాగంగా తహశీల్దార్ భాగ్యలత, ఎస్‌ఎస్‌ఎస్‌టీ టీం యూనస్, రూరల్ సిఐ ఈరన్న,



బంగారం తరలిస్తున్న ప్రైవేటు ఫైనాన్స్ వ్యక్తిని విచారిస్తున్న జెసి

కమర్షియల్ ట్యాక్స్ అధికారి మధుసూదన్‌రెడ్డిలు సాయుధ బలగాలు, పోలీసుల సమక్షంలో సాయంత్రం వరకు భద్రత కల్పించారు. మంగళవారం సాయంత్రం వరకు కూడా బంగారానికి సంబంధించి జిఎస్‌టి కాగితాలు తదితర వాటిని పోలీసులు పరిశీలిస్తూనే వున్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా పరిపూర్ణానందస్వామి

***- హిందూపురంలో ముక్కోణపు పోటీ ?***

**హిందూపురం, మార్చి 26 ప్రభాతవార్త**

హిందూపురం అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని శ్రీపరిపూర్ణానందస్వామి నిర్ణయించుకున్నారు. బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిత్వం తనకు ఖరారు అయిందనుకున్న సమయంలో స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ, టిడిపి అధిష్టానం టికెట్ రాకుండా అడ్డుపడిందని భావిస్తున్న పరిపూర్ణానందస్వామి ఈ మేరకు ఎన్నికల బరిలో దిగాలని కృతనిశ్చయంతో వున్నారు. ఈ నెల 31వతేదీన హిందూ సంఘాలు, స్వామి శ్రేయోభిలాషులు, మద్దతుదారుల నేతృత్వంలో జరగనున్న సభలో స్వామి తన నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు సమాచారం. హిందూపురం ఎంపి టికెట్ స్వామికి ఇస్తే మైనార్టీ ఓట్లు దూరం అవుతాయేమోనని భావించిన టిడిపి ఒత్తిడి తెచ్చి బిజెపి అధిష్టానాన్ని పక్కదోవ పట్టించారని స్వామి మద్దతుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజులుగా తమ సోషల్ మీడియా వేదికగా ఈ అంశంపై చర్చలు జరుపుతూ ఏకమవుతున్నారు. ఈ క్రమంలోనే వారంతా స్వామిపై ఒత్తిడి తెస్తూ ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తే ఖచ్చితంగా విజయం సాధిస్తామని పార్టీలకు అతీతంగా ప్రజలు ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు.



**జిల్లాలో ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకూడదు : జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**
**ఎన్నికల నియమావళి అతిక్రమణలు జరుగకుండా గట్టి నిఘా..!**
**సంక్షేమ పథకాలను ప్రజలకు చేరడంలో సోషల్ మీడియా కీలకం**
**అభివృద్ధి పాలనతో ప్రజల ఆదరణ పొందాము**
4 →

02ATP26_02ATP26.qxd 26-03-2024 PM 11:04 Page 1



## ఆరోపణలను మానుకోవాలి

- సమన్వయకర్త వీర లక్కప్ప



విలేకర్లతో మాట్లాడుతున్న ఈర లక్కప్ప

**అగళి, మార్చి 3 ప్రభాతవార్త**

ప్రతి ఇంటికీ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చేరవేసే వాలెంటీర్లను జనసేన అధినేత వాలెంటీర్లపై ఆరోపణలు చేయడం సరి కాదని వాటిని మాను కోవాలని వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త ఈరలక్కప్ప అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిరాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ఎన్నికల్లో వైకాపా మరోసారి గెలుస్తుందన్న అక్కసుతో జనసేన వాలెంటీర్లను విమర్శించడం సరికాదన్నారు. మహిళలు, రైతులు, యువత గుండెల్లో జగన్ మంచి స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. ఎన్ని పార్టీలు ఒక్కటైనా వైఎస్ఆర్ సిపి విజయాన్ని ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీనివాస్, సచివాలయాల కన్వీనర్ మహేంద్ర, వక్కలిగ సంఘం నాయకులు సీనియర్ వైఎస్ఆర్‌సిపి నాయకులు తిప్పేస్వామి, చంద్రప్ప, సురేష్, సతీష్, వెంకట స్వామి, రామన్న, రంగయ్య, దినేష్, నారాయణ, సూర్యనారాయణరెడ్డి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

**తిప్పేస్వామి ఉత్సవాల్లో ఈరలక్కప్ప :**

నాయకన హట్టి తిప్పేస్వామి ఉత్సవాల్లో భాగంగా ఇరిగేపల్లి గ్రామంలో చంద్రప్ప ఇంటిలో నిర్వహించిన తిప్పేస్వామి వేడుకల్లో సమన్వయ కర్త ఈరలక్కప్ప పాల్గొన్నారు. ప్రతి యేడాది తిప్పేస్వామి ఉత్సవానికి స్వామికి ఇష్టమైన కొబ్బరిని కాల్చి వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీ. ప్రతి భక్తుడు స్వామికి కొబ్బరిని కాలుస్తారు. అభిషేకం, మహా మంగళహారతి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా అచ్చంనాయుడు జన్మదిన వేడుకలు



అచ్చంనాయుడు జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్‌ని కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెలుగు తమ్ముళ్లు

**మడకశిర టౌన్, మార్చి 26 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చంనాయుడు జన్మదిన వేడుకలను మంగళవారంపట్టణంలో బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలుగు తమ్ముళ్లతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీకు అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న కింజారపు అచ్చంనాయుడు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. అచ్చంనాయుడు ఆధ్వర్యంలో 2024లో నారాచంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ ఘనంగా విజయం సాధిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, మండల కన్వీనర్లు మనోహర్ లక్ష్మినారాయణ, జిల్లా మైనార్టీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, అధ్యక్షులు, తెలుగు యువత, టిఎస్ఎఫ్, టిఎన్టీయుసి, కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం రోడ్డెక్కి మహిళలు..!



తాగునీటి కోసం రోడ్డెక్కి ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

**మడకశిర టౌన్, మార్చి 26 ప్రభాతవార్త**

వేసవి కాలం ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటి వరకు నెలరోజులపాటు మాకు తాగునీరు రావడం లేదని ప్రజా ప్రతినిధులు, అధికారులపై మండిపడ్డారు. మహిళావారం తెరువీధి గాంధీ బజార్, మారుతి నగర్, సిసి బండ, నాగన్న కుంటలలో 16,13,12,14ల వార్డులలో రోడ్డు వద్ద వందల సంఖ్యలో మహిళలు రోడ్డున బిందెలతో నిరసన తెలిపారు. దాదాపు గంట పాటు ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. మాకు నెల రోజులుగా తాగునీరు రావడం లేదని సంబంధిత సిబ్బంది అధికారులకు తెలిపిన కూడా మాకు న్యాయం చేయలేకపోతున్నారని వారు వాపోయారు. అసలే ఎండా కాలం తాగునీరు అవసరం ఎంతో ఉందని, పట్టి పట్టనట్లు అధికారులు ఉండడం దారుణమని మండిపడ్డారు. మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం ఉండటం వల్లే తాము ఈ రోజు రోడ్ ఎక్కిన పరిస్థితులు వచ్చాయని తెలిపారు. తాగునీరు కొనడానికి మా దగ్గర డబ్బులు లేవని, మున్సిపాలిటీ వాళ్లే మమ్ములను తాగునీటి ఇచ్చి ఆదుకోవలసిన బాధ్యత ఉందని వారు తెలిపారు. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించకపోతే మున్సిపాలిటీ కార్యాలయాన్నిముట్టడిస్తామని మహిళలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## శృతి జి.కృష్ణ విజయం



నూతన అధ్యక్షురాలు శృతి జి కృష్ణ

**పావగడ, మార్చి 26 ప్రభాతవార్త**

పావగడ తాలూకాలోని బ్యాడనూరు గ్రామ పంచాయితీకి మంగళవారం జరిగిన ఎన్నికల్లో శృతి జి కృష్ణ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి తహశీల్దార్ తెలిపారు. గ్రామ పంచాయితీలో మొత్తం 14 మంది వార్డు మెంబర్లు ఉండగా ఒకరు రాజీనామా చేయడంతో 13 మంది వార్డు మెంబర్లు ఉన్నారు. అధ్యక్ష స్థానం జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో మంగళవారం జరిగిన ఎన్నికల్లో శృతి జి.కృష్ణ, సరో జమ్మ, లలితమ్మలు నామినేషన్లు వేయగా శృతి జి కృష్ణకు 6 ఓట్లు, సరోజమ్మకు 4 ఓట్లు, లలితమ్మకు 2 ఓట్లు రాగా ఒక్క ఓటు ఇన్వాలిడ్ అయినట్లు తెలిపారు. రెండు ఓట్ల తేడాతో శృతి జి కృష్ణ విజయం సాధించినట్లు తెలిపారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**రామగిరి, మార్చి 26 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన రామగిరిలో అప్పుల బాధతో వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు.. రామగిరి ఎస్సీ కాలనీకి చెందిన నారాయణ(57) వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటుండేవాడు. సోమవారం రాత్రి అప్పుల బాధతో మనోవేదనకు గురై రామగిరి మ ండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఉదయం ఆ దారి వెంట వెళ్లేవారు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. వెంటనే వారు రామగిరి పోలీసులకు ఫిర్యాదు చేసి సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. కొన్ని ఏళ్ల క్రితం ప్రమాదంలో కాలు విరిగి అప్పులు పెరిగిపోయానట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య పార్వతమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డిఇఒ

**లేపాక్షి, మార్చి 26 ప్రభాతవార్త**



ఎంఇఒ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేస్తున్న డిఇఒ

మండల కేంద్రమైన లేపాక్షిలో 10వ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి మంగళవారం తనిఖీ చేశారు. నాలుగు పరీక్ష కేంద్రాలను ఆమె పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన నీరు. వైద్య సౌకర్యం వున్నాయా లేవా అని పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల అధికారులకు విద్యార్థులు పరీక్షలు సక్రమంగా వ్రాసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం లేపాక్షి ఎంఇఒ కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. డిఇఒ వెంట ఎంఇఒ నాగరాజు, తదితరులు వున్నారు.

## తిలక్‌నగర్ పాఠశాలకు ఆకతాయిల బెడద

**లేపాక్షి, మార్చి 26 ప్రభాతవార్త**



ప్రహరీగోడ ధ్వంసం చేసిన దృశ్యం

మండలంలోని తిలక్ నగర్ ప్రాథమికోన్నత పాఠశాలకు ఆకతాయిల బెడద ఎక్కువైందని ప్రధానోపాధ్యాయులు విశ్వేశ్వరయ్య తెలిపారు. గత రెండు రోజులుగా పాఠశాలలో మొక్కలు పూర్తిగా తొలగించారన్నారు. ప్రహరీగోడను పగులగొట్టడం జరిగిందన్నారు. పాఠశాల ప్రాంగణంలో నీటి కొళాయిలను అందుకు సంబంధించిన పైపులను కూడా పగలగొట్టారన్నారు. ఈ విషయంపై పలుమార్లు చట్టుపక్కల వారికి తెలిపినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. దీంతో విషయాన్ని ఎంఇఒ నాగరాజు దృష్టికి తీసుకరావడం జరిగిందన్నారు. ఎంఇఒ సూచనల మేరకు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశామని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.

## చంద్రబాబు ప్రజాగళాన్ని విజయవంతం చేద్దాం



విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**రామగిరి, మార్చి 26 ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రంలో గురువారం జరిగే ప్రజాగళం సభను విజయవంతం చేద్దామిన టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య, మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, రామ్మూర్తినాయుడు, పరందామ యాదవ్, శివకుమార్, శ్రీధర్‌నాయుడు, మాదాపురం శంకర్ మాట్లాడారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుని సబకు హాజరై తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో, బిసి డిక్లరేషన్, రాష్ట్రంలో జరుగుతున్న దౌర్జన్యాలు, అక్రమాలు ఎన్నికలలో మనం తెలుసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర వాటిపై దిశా నిర్దేశం చేస్తారని, ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు, అభిమానులు అందరు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

**అగళి, మార్చి 26 ప్రభాతవార్త**



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎస్ఐ వీరేష్ సిబ్బంది వాహనాలను ప్రతి రోజు నిషితంగా తనిఖీ చేస్తున్నారు. పి బ్యాడిగెర చెక్‌పోస్టు వద్దకు కొన్ని మీటర్ల దూరంలో కర్ణాటక సరిహద్దు ఉన్నందున ఆ ప్రాంతాల నుంచి అక్రమ మద్యం, నిషేదిత పదార్థాలు, డబ్బు, పేలుడు పదార్థాలు లాంటివి మండలంలోని రాకుండా ఎస్ఐ వీరేష్ తన సిబ్బందితో తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండలంలో అసాంఘీక కార్యకలాపాలను అరికట్టడంతోపాటు సరిహద్దుపై కూడా నిఘా వేసినట్లు తెలిపారు.

## వైసిపి కి రాజీనమా చేసిన కె లక్ష్మినారాయణ

**పుట్టపర్తి రూరల్ మార్చి 26 ప్రభాతవార్త**



కొర్రపాడు లక్ష్మినారాయణ

వైసిపి రాష్ట్ర నాయిబ్రాహ్మణ సంక్షేమ సంఘంలో గౌరవ అధ్యక్షునిగా పనిచేస్తున్న కొర్రపాడు లక్ష్మినారాయణ తన పదవికి,వైసిపి సభ్యత్వానికి రాజీనామా చేశాడు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తను 2012 నుండి వైసిపి చేరారని,ట్రేడ్ కన్వీనర్‌గా పనిచేశానని తెలిపారు. వ్యక్తిగత కారణాల రీత్యా రాజీనామా చేశారని,తన రాజీనామా పత్రాన్ని జిల్లా వైకాపా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్ కు సమర్పించి,తన రాజీనామాను ఆమోదించాలని కోరామని తెలిపారు.

## అధ్యక్షుడు నియామకం పై హర్షం

**పుట్టపర్తి రూరల్ మార్చి 26 ప్రభాతవార్త**

హిందుపురం పార్లమెంటు తెదేపా అధ్యక్షునిగా బివి వెంకట్రాముడును నియమించడంపై మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆయనను నియమించిన పార్టి జీతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడుకి,రాష్ట్ర జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.అహర్నిషలు పార్టి కోసం పనిచేసిన బివి వెంకట్రాముడుకు హిందుపురం పార్లమెంట్ అధ్యక్షనిగా ఎన్నికచేయడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.అతిచిన్న వయస్సులోనే కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి పార్టికోసం పనిచేసిన సాధారణ కార్యకర్తను గుర్తించి,టిడిపి అధినేత ఈ అవకాశం కల్పించాడాన్నారు.పార్టీలో కార్యకర్తగా కష్టపడితే ఎలాంటి గుర్తింపు దక్కుతుందో బివి వెంకట్రాముడే నిదర్శనమన్నారు.నారా లోకేష్ చేపట్టిన శంఖారావం,యువగళవ,చంద్రబాబు చేపట్టిన రా కదలిరా వంటి సభలు విజయవంతం కావడానికి టిడిపి మీడియా కోఆర్డినేటర్ గా ముఖ్యపాత్ర పోషించారన్నారు.బివి వెంకట్రాముడు భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని మాజీమంత్రి పల్లె ఆకాంక్షించారు.

## ప్రచారాన్ని విజయవంతం చేయండి

**అగళి, మార్చి 3 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ ఈరన్నగారి సునీల్ బుధవారం అగళి మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తారని కన్వీనర్ కుమారస్వామి తెలిపారు. ముందుగా దేవర పల్లి ఆంజినేయస్వామికి పూజలు నిర్వహించిన అనంతరం ఎన్నికలప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలోపాల్గొనాలని తెలిపారు.

## పదవతరగతి పరీక్షకు 1303 మంది గైహజరు

**కొత్తచెరువు మార్చి26 ప్రభాతవార్త**

జిల్లావ్యాప్తంగా జీవశాస్త్రం పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఈ పరీక్షకు జిల్లావ్యాప్తంగా 1303 మంది విద్యార్థులు గైహజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి తెలిపారు.జిల్లాలోని ధర్మవరం,పెనుకొండ డివిజన్‌లలోని 115 పరీక్షాకేంద్రాలలో జీవశాస్త్రం పరీక్షకు 25733 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 24430 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారని తెలిపారు.హాజరు శాతం 95 గా నమోదయిందని డిఈఓ తెలిపారు.

## ఆటో బోల్తా.. గాయపడిన విద్యార్థులు

**కొత్తచెరువు మార్చి22 ప్రభాతవార్త**



గాయపడిన విద్యార్థులను పరామర్శిస్తున్న ఆర్డిఓ భాగ్యరేఖ, డిఈఓ మీనాక్షి

ఆటో బోల్తా పడి పదవతరగతి విద్యార్థులు గాయపడిన ఘటన బుక్క పట్నం మండలంలో చోటుచేసుకుంది. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన జీవశాస్త్రం పరీక్షను ముగించుకొని తిరిగి స్వగ్రామమైన సిద్దారాం పురంకి ఆటోలో వెళ్తుండగా మధ్యహ్నం 2 గంటల సమయంలో చంద్రాయునిపల్లి వద్ద ఈ ప్రమాదం జరిగింది.వివరాల్లోకి వెళితే సిద్దారాంపురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ తన మిత్రుడు మద్యం సేవించి నిర్లక్షంగా తాగిన మైకంలో చేయడంతో ఆటో అదుపు తప్పి బోల్తా పడిందని స్థానికులు తెలిపారు. విద్యార్థులు చరణ్‌తేజ్, కృష్ణప్రసాద్, నరసింహులు,ఓబుళమ్మ, ఇమాములప్ప, విద్యార్థులు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డవారని వెంటనే అంబులన్స్ సహాయంతో బుక్కపట్నం ప్రభుత్వా ఆసుపత్రికి కొంతమందిని సత్యసాయి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు.వారిలో ఇద్దరి విద్యార్థులకు చేతులు విరగడంతో పరీక్షలు రాయలేని స్థితిలో ఉన్నారని విద్యార్థులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ,జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.

## నాయి బ్రాహ్మణుల అభివృద్ధే లక్ష్యం



ఎన్నికైన సంఘం నాయకులు

**పుట్టపర్తి టౌన్ మార్చి 26 ప్రభాతవార్త**

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని నాయి బ్రాహ్మణుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని ఈ సంఘం నాయకులు తెలిపారు. మంగళవారం జిల్లా గౌరవ అధ్యక్షులు,మాజీ ఉపాధ్యయుడు బి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణ నాయి బ్రాహ్మణుల సేవా సంఘం నూతన కమిటీని ఎన్నుకొవడం జరిగింది. పట్టణాధ్యక్షనిగా సుగమంచి శ్రీనివాసులు,ఉపాధ్యక్షునిగా సుగమంచి సుబ్రమణ్యం, కానుగుల క్రిష్టప్ప,ప్రధానకార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా మల్లేపల్లి జయ చంద్ర, జాయింట్ సెక్రటరీగ సుగమంచి వెంకటమణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా అభివృద్ధి చెందలంటే విభేదాలను మరిచి అందరూ ఏకదాటిపై నడవాలని పిలుపునిచ్చారు.పార్టీలకు అతీతంగా సంఘం సనిచేయాలని తమ సమస్యలను ఏ పార్టీ నాయకుదైతే నెరవేరుస్తామని ముందుకువస్తాడో ఈ పార్టీకే తమ మద్దతు ఉంటుందని చెప్పారు.సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని ఎన్నుకున్న నాయకులు ప్రతిజ్ఞా చేశారు.ఈ సందర్భంగా ఎన్నికైన నాయకులను నాయి బ్రాహ్మణులు పూలమాలలతో, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు సుగమంచి నాగరాజు, నాయకులు రమణ,వెంకటేష్,గోపాల్,గురు, ప్రసాద్,అశోక్, మురళి,పెడపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో చట్టాలపై అవగాహన కార్యక్రమం



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, మార్చి 26 ప్రభాతవార్త**

గ్రామాలలో టింబక్టివ్ కలెక్టివ్ సంస్థ, సహకారంతో చెన్నేకొత్తపల్లి మండల పరిధిలోని ఓబులంపల్లి గ్రామంలో, ఆదిశక్తి సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో మంగళ వారం, ఆదిశక్తి మహిళ సొసైటీ సభ్యులకుచట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సొసైటీ అధ్యక్షురాలు అస్వత్తమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాశక్తి సొసైటీ 9 మండలాల్లో పని చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా, బాల్య వివాహాలు గృహహింస, పిల్లలపై హింస, మద్యం తాగుడు గురించి, ఒక నాటక రూపంలో సభ్యులకు ప్రదర్శించారు. నాటకం ప్రదర్శించిన అనంతరం ఈ నాటకంపై చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిశక్తి సొసైటీ సీఈఓ, చిట్టెక్క, అలాగే మహాశక్తి సీఈఓ రమేజా, టింబక్టు సంస్థ నుంచి సుకన్య, మహాశక్తి పాలకవర్గం, వెంకటలక్ష్మి, ఆదెమ్మ, అస్వత్తమ్మ, అలాగే సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## దంత వ్యాధులపై అవగాహన



దంతవ్యాదులపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ జయశ్రీ

**పుట్టపర్తి రూరల్ మార్చి 26 ప్రభాతవార్త**

పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు దంత వ్యాధులపై వైద్యాధికారి డాక్టర్ జోత్స్న, డాక్టర్ జయశ్రీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు దంతముల పట్ల జాగ్రత్తలు పాటించాలని,ఉదయం నిద్రలేవగానే నోటిని శుభ్రపరుచుకోవాలని,బ్రష్ చేయు పద్ధతులను తెలియపరచి నోరు శభ్రపరచుకోనియడల కలుగు నోటి దుర్వాసన,దంతములు పుచ్చి పోవడం, గుండెకు సంబందించిన కలగు వ్యాధులను తెలియపరచి, నోరుశుబ్రముగా ఉండునిని ప్రతి ఒక్కరూ దంత సమస్యలు ఉన్న వెంటనే పరీక్షలు చేయించుకొవాలన్నారు.అందరూ ఆరోగ్యవంతమైన జీవనం గబపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ నగేష్,పిహెచ్‌ఎన్‌టిబి సూపర్‌వైజర్లు అబిద్,రాజేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆలయ అర్చకుడు మృతి

**హిందూపురం టౌన్, మార్చి 26 ప్రభాతవార్త**



పవన్‌కుమార్ (ఫైల్‌ఫోటో)

హిందూపురం బెంగుళూరురోడ్డు వెలసిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయ అర్చకులు పవన్‌కుమార్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆలయంలో సేవలు ముగించుకుని ఇంటికి చేరుకోగానే ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబసభ్యులు హుటావుటిన పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే పవన్‌కుమార్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారికి సేవలందిస్తూ పవన్‌కుమార్ మృతి చెందడం బాధాకరమని ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్పస్వామి అన్నదాన కమిటీ సభ్యులు విచారం వ్యక్తం చేశారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చూడాలి

-జిల్లా ఎస్పీ మాధవరెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ మాధవరెడ్డి

**పుట్టపర్తి రూరల్ మార్చి 26 ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో ఫ్యాక్షన్ గ్రామాలపై నిఘా ఉంచి ప్రశాంత వాతావరణంలో ఎన్నకలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పి ఎస్.వి మాధవరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం జిల్లా పోలీస్ కార్యలయంలో కాన్ఫరెన్స్ హాల్లో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గర పడే కొద్ది పోలీస్ వ్యవస్థ చాలా అప్రమత్తంగా ఉండాలని,క్రికెట్ బెట్టింగుల పై పోలీసులు నిఘా ఉంచాలని. ఎవరైనా బెట్టింగులకు పాల్పడితే గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పిలు,సిఐలు,ఎస్పైలు,నేర నివారణకు గట్టి చర్యలు తీసుకోవాలని ఎస్పి మాధవరెడ్డి పోలీసు అధికారులకు,సిబ్బందికి తెలియజేశారు.పోలీసులు భాద్యతగా పనిచెయ్యాలని ఎదైన సంఘటనలు జరిగినప్పుడు వాస్తవాలను మీడియాకు వెళ్ళడించాలని, బందోబస్తు విధులకు కార్యచరణ ప్రణాళికలు ఏర్పాటు చేసుకొవాలని,ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల పై నిఘా ఉంచాలన్నారు.ఎన్నకల సమయంలో పాత నేరస్తులపై నిఘావుంచి,సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించాలన్నారు.స్ట్రాంగ్‌రూముల వద్ద సిసి కెమెరాలతో పటిష్ట నిఘాఉంచాలన్నారు.ఎన్నికల నింబంధనలను ఉల్లంగించిన వారిపై వెంటనే ఎఫ్ఐఆర్ ను నమోదు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్, బార్డర్ చెక్ పోస్టులలో పోలీసులు,సెబ్ అధికారులు సమన్వయంతో ఎప్పటికప్పుడు తనిఖి చేలట్టాలన్నారు.చెక్‌పోస్టులలో ఎదైనా పట్టుపడితే సంబందిత ఇన్‌కంటాక్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.సి-విజిల్ యాప్‌లో ఎవరైన ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని ప్రశాంతవాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చూడాలని అధికారులను ఎస్పి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎన్ విష్ణు, డిఎస్పిలు కన్జక్షన్,వాసుదేవన్, శ్రీలత,బాబ్జి జాన్‌సైదు,దిశా డిఎస్పి శ్రీనివాస రావు, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం, సైబర్‌క్రైమ్ సిఐ హేమంత్ కుమార్, ఎలక్షన్ సెల్ సిఐ విక్రమ్,ఎస్బి ఎస్పై ప్రదీప్‌కుమార్,సిఐలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిక

**చిలమత్తూరు, మార్చి 26 ప్రభాతవార్త**



తేదేపాలో చేరుతున్న దృశ్యం

మండలంలోని పెద్దనపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గం కో ఆర్డినేటర్ శ్రీనివాస రావు సమక్షంలో వైసిపి నుండి 20 మంది తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలతో అసంతృప్తి చెంది టిడిపిలో న్యాయం జరుగుతుందని భావించి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని ఇందుకు ఆకర్షితులమై తేదేపాలో చేరుతున్నట్లు యువనాయకులు అశోక్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి గ్రామ పంచాయతీ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా రాజశేఖర్

**హిందూపురం టౌన్, మార్చి 26 ప్రభాతవార్త**



ఎన్నికైన కమిటీ సభ్యులు

హిందూపురం బార్ అసోసి యేషన్ అధ్యక్షునిగా న్యాయ వాది రాజశేఖర్ ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో ఆయన నాలుగు ఓట్లతో విజయం సాధించారు. రాజ శేఖర్ గతంలో ఏపిపిగా కూడా పనిచేశారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మురళి, ఆంజనేయులు, నంతోషి కుమారి, సంయుక్త కార్యదర్శిగా రత్నమ్మ, వెంకటేశ్వరరావు, కోశాధికారిగా ఈశ్వరప్ప, తదితరులను ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కమిటీ సభ్యులకు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

## శివాలయానికి 50వేలు విరాళం



విరాళం ఇచ్చిన కుటుంబ సభ్యులు

**శెట్టూరు, మార్చి 26 ప్రభాతవార్త**

శెట్టూరు మండలం లక్ష్మింపల్లి గ్రామ నివాసి అయినటువంటి రఘువీర్, వృత్తిరీత్యా బెంగుళూరులో పరిశ్రామికవేత్త దగ్గర పని చేస్తూ కాస్తకూసో సంపాదిస్తున్నాడు ఆ సంపాదించిన మొత్తంలో తాను పుట్టి పెరిగిన గ్రామానికి చేతనైన సహాయం చేయాలని తహతహలాడే ఈ యువకుడు ఇంతకు ముందు గ్రామంలోని యువకులు ఏదైనా క్రీడా పోటీలు నిర్వహించిన అందుకు తాను చేదోడుగా తన చేతనైన సహాయం చేసేవాడు అది నువ్వు కాక గ్రామదేవత అయినటువంటి శ్రీ కొల్లాపురమ్మ నూతన దేవాలయమునకు తనవంతుగా 50వేల రూపాయల భారీ విరాళాన్ని కూడా అందించాడు. గ్రామంలోని ఎవరికైనా ఏదైనా ఆరోగ్య సమస్సయలు వెలివెత్తిన, తన మిత్రులకు మిత్రులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు వ్యక్తిని కూడా నేనున్నానని ముందుకు వచ్చి వారి ఆరోగ్య క్షేమాలను దగ్గరుండి చూసుకుంటాడు. ఈ రఘువీర్ అంతేనుగాక ఈ రోజు స్థానిక శివాలయంలో ఇంతకు మునుపు ఇక్కడ ఎస్సైగా పని చేస్తున్నటువంటి యువరాజ్, బోయ వేయించడం జరిగింది. అందులో పుష్కలంగా నీరు రావడంతో దానికి మోటారు కావాలని గ్రామస్తులు రఘువీర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి వెంటనే స్పందించిన రవి దాదాపుగా ఒక లక్ష రూపాయలు విలువ చేసే మోటార్ సామాగ్రిని తన పుట్టిన గ్రామానికి, తన గ్రామంలో వెలిసినటువంటి శివాలయానికి విరాళంగా అందజేశారు. అడిగిన వెంటనే లేదు అనకుండా ఇంత మొత్తంలో విరాళాన్ని అందించిన రఘువీర్‌ను గ్రామస్తులు, ఆలయ కమిటీ వారు అభినందించారు.

## పదికి 76 మంది గైర్హాజరు

**బెలుగుప్ప, మార్చి 26 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో 10వ తరగతి విద్యార్థులు రాస్తున్న పరీక్షల్లో 589కిగాను 513 మ ంది హాజరయ్యారని మిగిలిన వారు 76 మంది గైర్హాజరయ్యారని విలేకర్లతో తెలియజేశ్వారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ పాఠశాలలో 197 మందికిగాను 139 మంది హాజరయ్యారు. శ్రీనివాస విద్యానికేతన్‌లో 200 గాను 197 మంది హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 197 మందికిగాను 187 హాజరయ్యారన్నారు.

# విద్యార్థుల పాదాల కొలతలు పంపించండి

అనంతపురం న్యూటౌన్, మార్చి 26 ప్రభాతవార్త

విద్యా కానుక ఐదో విడతకు సంబంధించిన ప్రక్రియ మొదలైందని, అందులో భాగంగా విద్యాక ఆనుక యాప్‌లో స్టూడెంట్ ఫుట్ మెజర్‌మెంట్ క్యాప్చర్ ఎనేబుల్ అయిందని, కనుక వెంటనే విద్యార్థుల పాదాల వాస్తవిక కొలతలను అందులో అప్‌లోడ్ చేయాలని డిఈఓ బి.వరలక్ష్మి ్త ఏపిసి జె.వరప్రసాద్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే యాప్‌లో ఆయా పాఠశాలలకు సంబంధించిన విద్యార్థుల వివరాలు నమోదు చేయండి ఉన్నాయన్నారు. ప్రస్తుతం వాస్తవంగా విద్యార్థి తరగతి చదువుతున్నాడో ఆ తరగతిలోనే ఆ విద్యార్థి పేరు ఉంటుందన్నారు. మొదటి రెండు,మూడు అక్షరాలను టైప్ చేయడం ద్వారా ఆ విద్యార్థి పేరును గుర్తించవచ్చు అన్నారు. కనుక ఒకటి నుంచి 9వ తరగతి వరకు అందరు విద్యార్థుల పాదముల కొలతలను ముందుగానే కొలిచి ఒక జాబితాను తయారు చేసుకుని, దాని ఆధారంగా కొలతలు నమోదు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తక్కువగాని, ఎక్కువగాని నమోదు చేయరాదన్నారు. సెంటీమీటర్లు, మిల్లీమీటర్లు సహా కచ్చితమైన కొలతను నమోదు చేయాలన్నారు. ఇందుకోసం ఒక లీగల్ సైజు పేపర్‌పై సెంటీమీటర్లను నమోదు చేసి, ఆ స్కేల్ ఆధారంగా విద్యార్థి పాదం ముందు వెనుక సరిచూసుకొని కచ్చితమైన కొలతను నమోదు చేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో బాలుర, బాలికల పాదాల కొలతలను నమోదు చేయాలన్నారు. విద్యా కానుక యాప్ కొన్ని గంటల్లో డిఫాల్ట్ పాస్‌వర్డ్‌కు సెట్ చేయబడుతుందన్నారు. కనుక లాగిన్ సమస్యలు కూడా ఉండవన్నారు. విద్యార్థుల పాదాల కొలతలను ఈ నెల 27వ తేదిలోగా యుద్ధ ప్రాతిపదికన విద్య కానుక యాప్‌లో అన్ని పాఠవాలల్లో నమోదు చేయాలన్నారు. విద్యా కానుక యాప్ క ఒన్ని గంటల్లో డిఫాల్ట్ పాస్‌వర్డ్‌కు సెట్ చేయబడుతుందన్నారు. కనుక లాగిన్ సమస్యలు కూడా ఉండవన్నారు. విద్యార్థుల పాదాల కొలతలను ఈ నెల 27వ తేదిలోగా యుద్ధ ప్రాతిపదికన విద్యా కానుక యాప్‌లో అన్ని పాఠశాలల్లో నమోదు చేయాలన్నారు. అన్ని మండలాల ఎంఈఓ 2లు ఈ మెసేజ్ తమ మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిల గ్రూపుల్లో షేర్ చేసి, అలాగే ఎమ్మార్సి సిబ్బంది ద్వారా ఫోన్లు చేయించి తెలియజేయాలన్నారు. ఎంఆర్‌సి సిబ్బంది, పిఆర్‌సిల ద్వారా, తాము నేరుగా హెచ్‌ఎంలతో మాట్లాడి గడువులోగా మీ మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లోని కొలతలు నమోదు చేసి కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. గత విద్యా సంవత్సరంలో విద్యార్థుల పాదాల కొలతల్లో సరిగా నమోదు చేయకపోవడంతో మిస్ మ్యాచ్ షూస్ అధజక శాతం వచ్చాయన్నారు. ఈ సారి అలాంటి పరిస్థితి తలెత్తకుండా పిల్లల పాదాల కొలతలను కచ్చితంగా నమోదు చేయాలన్నారు. తప్పు కొలతలు నమోదు చేసిన పాఠశాలల్లో సంబంధిత ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాల్సి ఉంటుందని, తప్పుగా నమోదు చేసిన హెచ్‌ఎంలపై చర్యలు తీసుకుంటామని ఎస్‌పిడి హెచ్చరించారని తెలిపారు.

# ప్రజల గుమ్మంముంగిటకే సంక్షేమాన్ని ఇచ్చిన ఘనత వైఎస్ జగన్‌దే

## అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, మార్చి 26 ప్రభాతవార్త

దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమాన్ని ప్రజల గుమ్మం ముంగిటకే తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కు తుందని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేఅనంత వెంకటరామిరెడ్డి పేర్కొ న్నారు. ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో భాగంగా నగరంలోని 4వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌డ్డితో కలిసి వైకాపాలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వివరించే బ్రౌచర్లను ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డి అందించారు. నగరంలోజరిగిన అభివృద్ధి రాష్ట్రంలో అమలు అవుతు న్న సంక్షేమ పాలనను చేసి వైసీపీకి ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాలెంటీర్ సచివాలయ వ్యవస్థల ద్వారా ప్రజల ముంగిటకే పరిపాలనను ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి తీసుకొచ్చారన్నారు. గత టిడిపి పాలనలో సంక్షేమపథకాలు అందాలంటే జన్మభూమి కమిటీ సభ్యులకు డబ్బులు ఇచ్చిన వారికి మాత్రమే అందేవన్నారు. నేడు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాలెంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు, పార్టీలు, కులాలు మతాలు చూడకుండా అందిస్తున్నారన్నారు. నగరంలో సైతం 25వేల మంది పేదలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఇంటిపట్టాలను అందించడం తోపాటు ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టామన్నారు. ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్ర మంలో పలువురు ప్రజా ప్రతి నిధులు, వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# వైసీపీ అభ్యర్థిని మార్చకపోతే సహకరించడం

## - మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ సత్యనారాయణరెడ్డి



మాట్లాడుతున్న వైసీపీ అసమ్మతి నేతలు

శింగనమల, మార్చి 26 ప్రభాతవార్త

నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చకుంటే సహకరించే ప్రసక్తే లేదని మాజీ మఆర్కెట్‌యార్డు చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని శివపురం పెద్దమ్మ దేవా లయం వద్ద నియోజకవర్గంలోని వైసీపీ అసమ్మతి నేతలంతా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శింగనమల నియో జకవర్గంలో వైకాపాను గెలిపించుకుని ముఖ్యమంత్రికి గిఫ్ట్‌గా ఇవ్వాలనుకుంటున్నామని, అందుకు వైసీపీ అభ్యర్థి మార్పును కోరుతున్నామని వారు నిరసన గళాన్ని వినిపించారు. త్వరలోనే అభ్యర్థిని మార్చకపోతే భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామన్నారు. తాడోపేడో తేల్చుకోవడానికి తాము సిద్ధమని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో నార్పల సత్యనారాయణ రెడ్డి, గార్లదిన్నె నారాయణరెడ్డి, తరిమెల వంశీగోకుల్‌రెడ్డి, చామలూరు రాజగోపాల్, మిద్దె కుళ్లాయప్ప, చెన్నంపల్లి రాజశేఖర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి రామకృష్ణ, వెంకటరాముడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# బద్రీ గ్రూపు చేసిన మాటల్లో వాస్తవం లేదు




మాట్లాడుతున్న హిజ్రాలు

అనంతపురం కల్చరల్, మార్చి 26 ప్రభాతవార్త

మేం ఇక్కడ పుట్టాం.. ఇక్కడే అడుక్కుని బతుకుతాం.. అంతే కాని ఒకరి కింద ఉండి ఊడిగం చేయలేమని హిజ్రాలు మయూరి, చిట్టి తదితరులు మీడియా ఎదుట వాపోయారు. తమకు నెల్లూరు హాసిని, బద్రీల నుంచి ప్రాణహాని ఉందని, తమకు పోలీసులు రక్షణ కల్పించాలని వేడుకున్నారు. మంగళవారంస్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. 40 ఏళ్లుగా అనంతపురం నగరంలో బిక్షాటన చేస్తున్నామ న్నారు. 12 ఏళ్లుగా రాయలసీమహిజ్రా గ్రూపు లీడర్ అయిన హామీని వద్ద ఉన్నామని, బిక్షాటనలో వచ్చిన దాంట్లో సగానికిపైగా ఇచ్చే వారమన్నారు. నగరం తోపాటు బహుమతులు, బంగారు సైతం అప్పులు చేసి మరీ అందజేశామన్నారు. ఇవ్వకపోతే చిత్రహింసలకు గురిచేస్తారని వాపోయారు. దీనిని భరించలేక తాము హాసిని నుంచి విముక్తి అయి ఎక్కడకు వెళ్లకుండా అనంతపురంలోనే ఉంటూ ఇక్కడే అడుకుంటున్నామన్నారు. దీనిని జీర్ణించుకోలేని నెల్లూరు హాసిని అనంతపురంకు చెందిన బద్రీని లోబర్చుకుని మా మధ్య విభేదాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో హిజ్రాలు రోజా, విన్నీ, శర్మ, రాధా, సరిత, అంజలి, కరిష్మా తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రజల కల సాకారం

## - నగర ప్రజలకు అందుబాటులోకి వచ్చిన వెహికల్ అండర్‌పాస్



అండర్ పాస్ రోడ్డులో నడిచి వస్తున్న నగర మేయర్‌వసీం

అనంతపురం సిటీ, మార్చి 26 ప్రభాతవార్త

నగర ప్రజలు ఎంతో కాలంగాఎదురుచూస్తున్నటవర్‌క్లాక్ వద్ద వెహికల్ అండ్ పాస్ మంగళవారం నుంచి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. బళ్లారి బైపాస్ నుంచి పంగల్ రోడ్డు వరకు నగరం మీదుగా నిర్మించిన నాలుగు వరుసల రహదారి నిర్మాణపు పనులలో భాగంగా పిటిసి వద్ద ప్లైఓవర్‌ను గతంలో నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. నగర ప్రజల సౌలభ్యం కోసం ప్లైఓవర్ కింద అండర్‌పాస్‌ను సైతం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిప్రత్యేకంగా ఉన్నతాధికారులతో చర్చించి ఏర్పాటు చేయించారు. ఈ అండర్‌పాస్ ఏ ర్పాటు వల్ల నగరంలోని పిటిసితోపాటు ఫస్ట్ రోడ్, సెండ్, థర్డ్ రోడ్డు ప్రజలు ప్లైఓవర్‌పై ప్రయాణించకుండా తక్కువ వ్యవధిలోనే గమ్య స్థానానికి చేరే అవకాశం ఏర్పడింది. అండర్ పాస్‌పనులు పూర్తి కావడంతో మంగళవారం నుంచి వాహన రాకపోకలను ప్రారంభించారు. ఎన్నికల కోడ్ ఉ ండటంతో ఎలాంటి ఆర్బాటాలు లేకుండా ప్రజలు అండర్ పాస్ ద్వారాప్రయాణించే సౌక ర్యాన్ని అందుబాటులోకి తీసు కొచ్చారు. కాగా నగర మేయర్ వసీం, పలువురు నేతలతో కలిసి రెండో రోడ్డు నుంచి టవర్‌క్లాక్ వరకు అండర్‌పాస్లఓ నడిచి వచ్చి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మహన్‌రెడ్డి సహాయారంతో ఎమ్మెల్యే అనంత వెంక టరామిరెడ్డి కృషితో నిర్దిష్ట గడువులోపే రైల్వే అండర్‌పాస్ నగర ప్రజలకు అందుబాటులోకి రావడంజరిగిందన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి హిందూపురం పార్లమెంట్ అధ్యక్షునిగా బివి.వెంకటరాముడు



వెంకట్రాముడు

అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త బ్యూరో

తెలుగుదేశం పార్టీ తరపున హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులుగా వెంకట్రాముడును నియమిస్తూ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనా యుడు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం టిడిపి రాష్ట్ర కార్యాలయం నియామక ఉత్తర్వులను విడుదల చేసింది. తెలుగుదేశం పార్టీ తరపున ఎన్నో ఏళ్లు అనంతపురం జిల్లా ప్రచార కార్యదర్శిగా పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. మీడియా ప్రతినిధులతో పార్టీ నాయకులతో సఖ్యతగా ఉంటూ టిడిపి బలోపేతానికి బివి.వెంకటరాముడు చేశాడు. టిడిపి యువ నాయకులు నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు వెంకటరాముడు ప్రతిభను గుర్తించి గత ఏడాది యువగళం పాదయాత్ర రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్‌గా వెంకటరాముడిని నియమించారు. యువగళం పాదయాత్రలో వెంకటరాముడు చేసిన కృషిని గుర్తించి ప్రస్తుతం అనంతపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడిగా వెంకటరాముడు నియమించడం విశేషంగా చెప్పవచ్చు.

# ఘనంగా తోట రామ్మోహన్ జన్మదిన వేడుకలు



రోగులకు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

శింగనమల, మార్చి 26 ప్రభాతవార్త

జనసేనపార్టీ యువప యకుడు తోటా రామ్మోహన్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మండల కేంద్రంలోని క మ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం తోటా రామ్మోహన్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థి గెలుపుకోసం శింగనమల, అనంతపురం అర్బన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటామని తెలిపారు. రానున్న కాలంలో ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగేషమ్మ, శ్రావణి, మద్దిలేటి రెడ్డి, రమేష్, అశోక్, కిరణ్‌కుమార్, సాయిశంకర్, రాయల్ మధు, నాగరాజు, శీను, రాము, శ్రీనివాస్‌నాయక్, రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పథకాలే అభ్యర్థి విజయానికి సోపానాలు

## - ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

కదిరి, మార్చి 26 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మ గ్బుల్ అహ్మద్ విజయానికి సోపానాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి న జిమున్నీసా సాధిక్ పేర్కొన్నారు. మంగళవారం కదిరి మున్సిపల్ పరిధిలోని 6, 24 వార్డులలో మున్సిపల్ చైర్‌పర్సన్, మగ్బుల్ అహ్మద్ సతీమణి బిఎస్.దిల్షాద్‌పర్వీన్ మగ్బుల్‌లు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలోని ప్రతి అక్క చెల్లెమ్మలనుసొంత కుటుంబ సభ్యులుగా భావించి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అంతకంటే ముందు మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్, బిఎస్.దిల్షాద్ పర్వీన్ మగ్బుల్‌లు వార్డుల్లోకి ప్రవేశించగానే కార్యకర్తలు, నాయకులు పూల వర్షంకు రిపిస్తూ ఘన స్వాగతం పలికా రు. వచ్చే ఎ న్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి కదిరి అభ్యర్థి మగ్బుల్ అహ్మద్‌ను, ముఖ్య మంత్రిగా జగన్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# నేడు క్లస్టర్ యూనిట్‌ఇన్‌చార్జ్‌ల సమావేశం



వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, మార్చి 3 ప్రభాతవార్త

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్‌పార్టీ సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు రాయల్ ఫంక్షన్ హాల్ సమావేశ: జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు,రాష్ట్ర కార్యదర్శిలు, వివిధ సాధజకార కమిటీ నాయకుఉల, డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలు, మాజీ కార్పొరేటర్‌లు, తెలుగు మహిళలు, వివిధ అనుబంధ కమిటీ అధ్యక్ష కార్యదర్శిలు, సమన్వయకర్తలు బూత్ ఇన్‌చార్జ్‌లు హాజరు కావాలన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థులకు బహుమతులు



బహుమతులను చూపుతున్న విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 26 ప్రభాతవార్త

నగరంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఏటిపి-7 బ్రాంచ్‌లో ప్రిన్సిపాల్ పర్వీన్ ఆధ్వర్యంలోమై స్కూల్ మై ఫ్రైడ్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం ఎజిఎం సుబ్బారెడ్డి తన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులను, ప్రిన్సిపాల్‌ను, డీన్ చంద్రమోహన్‌లను అభినందించారు.

# వైఎస్సార్‌సిపిని ఆశీర్వదించండి

## బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ యాదవ్,సర్పంచ్ అంజినేయులు యాదవ్



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న నాయకులు

అనంతపురం రూరల్,మార్చి26ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైఎస్సార్‌సిపి మళ్ళీ గెలుపొందితేనే సంక్షేమ పథకాలు కొనసాగింపు సాధ్యమవుతుందని కావున వైఎస్సార్‌సిపిని మారోమారు ఆశీర్వదించాలని బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ యాదవ్,రాచానపల్లి సర్పంచ్ అంజినేయులు యాదవ్,వైకాపా నేతలు పేర్కొన్నారు. మంగళవారం అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌నగర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించి ప్రభుత్వం అందించిన పథకాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలోని బిసి,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీల సంక్షేమానికి చిత్తశుద్దితో కృషి చేస్తున్న వైఎస్సార్‌సిపికి అండగా నిలవాలన్నారు.రాష్ట్ర ప్రజల కోసం పరితపితూ వారి బాగోగులు గురించి ఆలోచించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ముఖ్యమంత్రిగాను అదే విధంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా చేసుకోవాలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.టిడిపి అధికారంలో ఉన్న సమయంలో రైతులు,ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో ఒకసారి అలోచన చేసుకోవాలన్నారు.గతంలొ ప్రభుత్వ పథకాలు రావాలంటే ఎంతమం దివద్దకు పోయేవారే గుర్తు చేసుకోవాలన్నారు. ఆదే వైఎస్ జగన్ సిఎం అయిన తరువాత పార్టీలకు,మతలాలకు,కులలాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని కావున సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మారోమారు ముఖ్యమంత్రి చేసుకుంటేనే పేద ప్రజలు మరింత అభివృద్ధి చెందుతారన్నారు. కావున మీరంత ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ,ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇద్దరికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో తోగట కార్పొరేషన్ డైరెక్టర్ పూజారి ప్రభావతి రామ్మోహన్, ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,జెడ్పిటిసి చంద్రకుమార్,మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాల్‌రెడ్డి,పవన్‌కుమార్,పిఏసి చైర్మన్ జయకృష్ణారెడ్డి,మాజీ ఎంపిపి సూర్యనారాయనరెడ్డి, సర్పంచులు సుబ్బిరెడ్డి,మల్లెల పుష్పావతిలింగమయ్య, ఎంపి టిసిలు గౌస్,సంజీవ రాయుడు, మండల కన్వీనర్ సుంకన్న,ఉప సర్పంచ్ వరలక్ష్మి,అంజనాదేవి, రామాంజనరెడ్డి,నాయకులు ఉట్టి బాలకృష్ణ,భానుకోట శివ,మాధవరెడ్డి, లాలు స్వామి, రవి,హర్ష,డిలర్లు రామా ంజినే యులు, అశోక్‌ఆనంద్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ,అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా కదిరి పార్థసారథి రెడ్డి, S/o కదిరి నరసింహారెడ్డి, 4-141 నాయునిపల్లి, కొలిమిగుండ్ల, కర్నూలు 518123, 4-141, నాయునిపల్లి నందు నివసిస్తున్న కదిరి పార్థసారధి తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూల్స్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY

This Property holder Name : KADIRI PARTHASARATHA REDDY

SY NO: 440/B3A2, Total : 96.66 Sq.Yards

The property is situates in TADIPATRI mandal with the following particulars.

DOC NO: 1136/2020

East: ముచ్చుమర్రి ఇమామ్ సాహెబ్, South: R&B రోడ్డు, West : యర్రబేరమ్మ గారి ఫకూర్‌సాబ్ ఇల్లు, North: ఏరాసి ఫకీరప్ప బైలు స్థలం

C.RAMESHNATHA REDDY (Advocate), THADIPATRI

# కుమ్మర నరేష్‌కు డాక్టరేట్ ప్రధానం



కుమ్మర నరేష్

అనంతపురం సిటీ, మార్చి 26 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏ ఇంగ్లీష్ విభాగంలో పరిశోధనలు చేసిన కుమ్మర నరేష్‌కు జెఎన్‌టియు డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. యోగి వేమన యూనివర్సిటీలో ఎంఎ ఇంగ్లీష్ పూర్తి చేసిన నరేష్ ప్రముఖ ఆంగ్ల రచయిత కెవి.రఘుపతి రచనల్లోని ముఖ్యాంశాలతో సెలెక్ట్ పోయం ఆఫ్ కెవి.రఘుపతి ఎ స్టమటిక్ స్టడీ అనే అంశంపై నరేష్ పరిశోధన చేశారు. పలువురు ప్రముఖుల మౌఖిక పరీక్ష అనంతరం నరేష్‌కు డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన నరేష్ ఉన్నత చదవులు చదవడతోపాటు పిహెచ్‌డి సాధించి డాక్టరేట్ పొందడం ఎందరికో ఆదర్శమని ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మగ్బుల్ అహ్మద్



ప్రార్థనలు చేస్తున్న మగ్బుల్ అహ్మద్

కదిరి, మార్చి 26 ప్రభాతవార్త

కదిరి మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులోగల షామిరియా మసీదులో మంగళవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో కదిరి నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్ అహ్మద్ పాల్గొన్నారు. ఆయనతోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్ కౌన్సిలర్లు ఇస్మాయిల్, ఖీసీం, వైసీపీ నాయకులు దాదు, షాను, కార్యకర్తలు, నాయ కులు పాల్గొన్నారు.

# సెకండరీ గ్రేడ్ టీచర్లను స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లుగా ట్రైనింగ్ ఇచ్చి పంపాలనే ఆలోచనన విరమించుకోవాలి

## - నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్

అనంతపురం న్యూటౌన్, మార్చి 26 ప్రభాతవార్త

రాష్ట్రంలో దాదాపు 50వేలకుపైగా ఉపాధ్యాయుల అవసరం కాగా ఉన్న వాళ్లని సర్ ప్లస్‌గా చూపించి ఎస్జీటిలుగా నియామకం పొందినుపాధ్యా యులను స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లుగా ట్రైనింగ్ ఇచ్చి కన్వర్ట్ చేయాలనే ఆలోచన దుర్మార్గమని వెంటనే ఇలాంటి ఆలోచనలు విరమించుకోవాలని, స్పెషల్ ఎడ్యుకేషన్ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా అవసరమైన ఉపాధ్యాయులను నియమించుకోవాలి తప్పా ఉన్నవారిపి పంపించాలని చూడటం మానుకోవాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, ప్రకటన ద్వారా తెలియజేశారు.

# రఘువీరారెడ్డి తరహాలో కళ్యాణదుర్గాన్ని అభివృద్ధి చేస్తా



శెట్టూరు రోడ్‌షోలో అభ్యర్థి అమిలినేని



రోడ్‌షోలో ప్రసంగిస్తున్న అమిలినేని

( మొదటి పేజీ తరువాయి ) గ్రామీణ రహదారులన్నీ అధ్వాన్నంగా ఉన్నాయని, తాను అధికారంలోకి రాగానే రహదారులను పునర్నించేందుకు కృషి చేసి, మెరుగైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.రోడ్‌షో కార్యక్రమం ఐదుకల్లు గ్రామం నుండి ప్రారంభమై యాటకల్లు,మీదుగా శెట్టూరు మండల కేంద్రం వరకూ సాగింది.

రోడ్‌షోకు జనస్పందన అంతంతమాత్రమే :-ఇదిలా ఉండగా మంగళవారం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు నిర్వహించిన రోడ్‌షోకు జనస్పందన అంతంత మాత్రంగా సాగినట్లు ప్రజలు భావిస్తున్నారు.టిడిపిలో వర్గపోరుకు ముగింపు లేకపోవడంతో ఇంకా కార్యకర్తలు, నాయకులు కొందరు మౌనంగానే ఉన్నట్లు తెలుస్తోంది. దీనికితోడు ఉమ్మడి అభ్యర్థి అంటూ ప్రచారమే తప్ప జనసైనికులు ఒకరిద్దరు మినహా పార్టీ క్యాడరంతా పాల్గొనడం లేదని తెలుస్తోంది. కళ్యాణదుర్గంలో భారతీయ జనతాపార్టీకి ఎమ్మెల్యే అభ్యర్థి స్థాయి నాయకులతో పాటు ఇటీవల కాలంలో కాస్త పట్టు సాధించిన సందర్భం ఉన్నా వారికి ఎలాంటి అహ్వానం లేకపోవడంతో అ పార్టీ ప్రచారానికి దూరంగా ఉన్నట్లు అ పార్టీ కన్వీనరు ముప్పూరి దేవరాజ్ అభిప్రాయపడుతున్నారు. షోషియల్ మీడియా వేదికగా గొప్పగా ప్రచారం తప్ప అచరణలో మాత్రం అదరణ అంతంత మాత్రమేనన్న విమర్శలు ఉన్నాయి.

# ఆరోగ్య సురక్షను తనిఖీ చేసిన ఇంచార్జ్ డిఎంహెచ్ఓ సుజాత



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఇంచార్జ్ డిఎంహెచ్ఓ సుజాత.

అనంతపురం రూరల్, మార్చి 26 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కామారుపల్లి సచివాలయంలో అధికారులు ఆరోగ్య సురక్ష 2 క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఇంచార్జ్ డిఎంహెచ్ఓ సుజాత డాక్టర్ మనోజ్,పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లాలతో కలసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కోడ్‌కు అనుగుణంగా విధులు నిర్వహించి ఆరోగ్య సురక్ష2లో ప్రజలకు వైద్యసేవలు అందించి వారి అందరికి మందులు అందించాలన్నారు.ఆరోగ్య సురక్షలో ఎటువంటీ సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు.ఆరోగ్య సురక్షకు వచ్చే ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని ఈ అవకాశాని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు,సచివాలయ ఉద్యోగులు,ఆశావర్కర్లు,ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు 3074 మంది గైర్హాజరు

అనంతపురం న్యూటౌన్, మార్చి 26 ప్రభాతవార్త

పదో తరగతి పబ్లిక్‌పరీక్షల్లో భాగంగా మంగళవారం జరిగిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 142 పరీక్ష కేంద్రాల్లో ఉదయం 9:30గంటలనుంచి 12:45 గంటల వరకు జరిగిన పరీక్షలకు 34427 మందికి గాను 33313 మంది హాజరైయ్యారని, మిగిలిన 3074 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని డిఈఓ బి.వరలక్ష్మి, ఏసి గోవిందనాయక్ తెలిపారు. డీఈఓ-2, ఏసి2, ప్లయింగ్‌స్క్వాడ్ 31 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడం జరిగింది. అదే విధంగా మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 5:30 గంటల వరకు 17 సెంటర్లలో జరిగిన ఓపెన్ స్కూల్‌పరీక్షలకు 3449 మందికిగాను 3169 మంది హాజరయ్యారని, మిగిలిన 280 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని డిఈఓ, ఏసి తెలిపారు.

04ATP26_04ATP26.qxd 26-03-2024 PM 11:35 Page 1



# ఈ నెల 28న బాబు పర్యటనను విజయవంతం చేయండి

## - మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కందికుంట, జనసేన, బిజెపి ఇన్‌చార్జ్‌లు

కదిరి, మార్చి 26 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పర్యటన కదిరి నియోజకవర్గంలో ఈ నెల 28 నిర్వహిస్తున్నట్లు టిడిపి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, బిజెపి వేణుగోపాల్‌రెడ్డి, జనసేన ఇన్‌చార్జ్‌లు బైరవ ప్రసాద్‌లు తెలిపారు. ఇందుకు సంబంధించి మంగళవారం స్థానిక టిడిపి మాజీ కందికుంట వెంకట ప్రసాద్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ నెల 28న సాయంత్రం 5 గంటలకు ఎస్‌టిఎస్‌ఎన్ డిగ్రీ కళాశాలలో హెలీ ప్యాడ్ ద్వారా చేసుకుని అక్కడి నుంచి కదిరి పట్టణంలో రోడ్‌షో పూలే విగ్రహం వరకు నిర్వహిస్తామన్నారు. తదుపరి నిర్వహించే సభలో టిడిపి, బిజెపి జనసేన పార్టీ కార్యకర్తలు, శ్రేణులు సానుభూతి పరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మూడు పార్టీల కలయిక అనేది ఎన్డీఏ కూటమిగా రాష్ట్రాన్ని కాపాడుకోవాలని, అదోగతి పాలైన రాష్ట్రాన్ని ముందుకు తీసుకు పోవాలన్న నిజాన్ని చేజిక్కించుకోవాలన్న దృఢ సంకల్పంతో కూటమి ఏర్పడిందని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. బిజెపిని కలిసిన తర్వాత కొంత మంది దృష్ట శక్తులు అపోహలు సృష్టించే కార్యక్రమాన్ని మొదలు పెట్టారన్నారు. ఎక్కడ కూడా రాష్ట్రం అభివృద్ధికోసం భవిష్యత్తులో మళ్లీ ఏర్పడేది ఎన్డీయే అనేది ఒక ఆలోచన అని, ఎన్డీఏ కూటమిలో టిడిపి, జనసేనలు చేరాయన్నారు. రాష్ట్రాన్ని పూర్తి స్థాయిలో నిర్మించుకోవాల్సిన అవసరం బాధ్యత బాబు లాంటి సమర్థవంతమైన నాయకుడు, అనుభవమున్న నాయకుడు బాధ్యత కలిగిన పవన్ తో ద్పాటు జాతీయ స్థాయిలో ఏర్పడబోయే ఎన్డీయే అధినేత మోదీ ఆశీస్సులు రాష్ట్రానికి అవసరమని ముందుకు పోతు న్నామన్నారు. కులాలకు ప్రాం తాలకు అతీతంగా, కూటమిని ఆశీర్వదించాలని కందికుంట కోరారు. కూటమిని ఆదరించే దిశలో ఎన్నికల ప్రచారం నిర్వ హించే కార్యక్రమం తలపెట్టిన కదిరి పట్టణంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొని దిగ్విజయం చేయాలని రాక్షస పరిపాలన అందిస్తున్న జగన్‌కు ఒక సందేశాన్ని పంపించేటువంటువంటి ఆలోచనకు మద్దతు ఇవ్వాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ కూటమి కదిరి నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలవబోతోందన్న సందేశాన్ని అందించేటువంటి దిశగా అడుగులు వేద్దామని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి, జనసేన ఇన్‌చార్జ్‌లు టీడీపీ ఆహ్వానాన్ని మన్నించి పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట

# అభివృద్ధి పాలనతో ప్రజల ఆదరణ పొందాము

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం రూరల్, మార్చి 26 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన అందించి రాష్ట్ర ప్రజల ఆదరణ పొందడం జరిగిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సంధ్బంగా వైఎస్ ఆర్‌సిపి కార్యాలయంలో పట్టణంలోని 16వ 20వ వార్డులకు సంబంధించిన దాదాపు 325 కుటుంబంలోని వారంద రూ కూడా వైఎస్ఆర్‌సిపి పార్టీలోకి చేరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వాని ంచారు. ఈ కార్యక్రమం 16వ వార్డు కౌన్సిలర్ కేత లోకేష్, 20వ వార్డు మేడాపురం సూరి ఆధ్వర్యంలో జరిగా యి. అనంతపురం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఐదు సంవ త్సరాలుగా కులాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా, అన్ని, వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ, ము ఖ్యమంత్రి మంచి పాలన అందిం చడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఎన్నిల్లో ఇచ్చిన హామీలు అన్ని కూడా దాదాపు 90 శాతము అమలు పరిచిన ఘనత ముఖ్యమంత్రి ఎన్ని కల్లో ఇచ్చిన హామీలు అన్ని కూడా దాదాపు 90 శాతం అమలు పరిచిన ఘనత ముఖ్యమంత్రి కె.దక్కిందని, ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధి పనులు జగన్‌మోహన్‌రెడ్డి చేయ డం జరిగిందన్నారు. నియోజక వర్గాన్ని అభివృద్ధి బాటలో నడపడం జరిగిందని, మరిన్ని పనులు చేయాల్సి ఉందని, వచ్చే సార్వత్రిక ఎన్ని కల్లో మరోసారి ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలిపి ంచాలని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు తాను చేసిన అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకుని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్‌రెడ్డి, నీలూరి ప్రకాష్, గోరకాటి పురుషోత్తంరెడ్డి, తోపుదుర్తి వెంకట రాముడు, జీలాన్‌బాషా, శంకర్ యుగంధర్, బీరే కేశవ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే

# వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలి

## - బికె.పార్థసారథి, సవితలు

పెనుకొండ, మార్చి 26 ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేసి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని హిందూపురం ఎంపి అభ్యర్థి బికె.పార్థసారధి, పెనుకొండ నియోజకవర్గం అభ్య ర్థి సవితలు అన్నారు. మంగళశారం పెనుకొండ మండల కేంద్రంలో పార్లమెంట్ బికె.ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గం విస్తృతస్థాయి సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బికె మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో పెనుకొండ నియోజకవర్గం, హిందూ పురం పార్లమెంట్‌లోని అన్ని నియోజక వర్గాలు ఎంపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సవిత మాట్లాడు తూ.. తెలుగుదేశం పార్టీలో ఎలాంటి గ్రూపులు, విబేధాలు లేవని అందరూ కలిసి కట్టుగా పని చేద్దామన్నారు.

వైసీపీ పాలనకు చరమగీతం పాడేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. వచ్చేది టిడిపి జనసేన, బిజెపి ప్రభుత్వమే అని రాష్ట్రాన్ని ప్రతి వైపు నడిపించే నాయకుడు చంద్రబాబు నాయుడన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా పని చేసి పెనుకొండలో తెలు గుదేశం పార్టీ జెండా ఎగురవే ద్దామని పార్లమెంట్ అభ్యర్థి పార్థసారధి అత్య ధిక మెజార్టీతో గెలిపిద్దామని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు మాట్లాడుతూ.. ఐక్యమత్యేమే మహాబలం నియోజక వర్గంలోని నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పని చేసి ఎమ్మెల్యే అభ్యర్థి సవిత, ఎంపి అభ్యర్థి బికె.పార్థసారధిలను అఖండ మెజార్టీతో గెలిపిద్దామని అన్నారు. అనంతరం గోరంట్ల పరిగి, సోమందేపల్లి, రొద్దం, పెనుకొండ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రచార కార్యక్రమంపై చర్చించారు.



మాట్లాడుతున్న బికె.పార్థసారధి



మాట్లాడుతున్న సవిత



కార్యక్రమానికి హాజరైన టిడిపి నాయకులు

# సంక్షేమ పథకాలను ప్రజలకు చేరడంలో సోషల్ మీడియా కీలకం - ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, మార్చి 26 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడమేకాకుండా లబ్దిదారులను వైసీపీ వెంట నడిపించడంలో సోషల్ మీడియా ఎంతో కీలకమని అర్బన్ ఎమ్మెల్యే అనంతవెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 27 నుంచి చేపట్టనున్న నేను సిద్ధం బస్సు యాత్రకు సంబంధించి సోషల్ మీడియా ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లు మంగళవారం ఎమ్మెల్యే విడుదలచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షమ్రం లక్ష్యంగా సీఎం జగన్‌పరిపాలన కొనసాగిందన్నారు. వైసీపీ పాలనలో జరిగిన మేలును సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి మరోమారు వైసీపీ గెలుపుకు కృషి చేయాలని సోషల్ మీడియా కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వైకాపా సోసల్ మీడియా జిల్లా అధ్యక్షులు నరేంద్రనాథ్‌రెడ్డి, అర్బన్ నియోజకవర్గ సోషల్ మీడియా అద్యక్షులు గోళ్ల శ్రావణ్‌రెడ్డి, గనరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, జేసిఎస్ జిల్లా కన్వీనర్ శివారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, మహిళా విభాగం నగరాధ్యక్షురాలు కృష్ణవే ణి, కార్పోరేటర్ బాలాంజినేయులు, నాయకులు నవీన్, రాణి, కేశవరెడ్డి, నరసింహా, వాసు తదితరులు పాల్గొన్నారు.



సిద్ధం బస్సు యాత్రపోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనంత

# ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలి - జేసీ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త

కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు నివేదికలను సకాలంలో అందించాలని జాయింట్ కలెక్టర్, ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పట్టంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేసీ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ ఎంఎంయు, సీఆర్‌యు, ఎఫ్‌ఎంయు, ఈఎంయు, ఎస్‌డబ్ల్యూపీయు మోదలైన ఇంచార్జులు వారి బృందాలతో షిఫ్టుల వారిగా పనిచేయించాలన్నారు. ఎన్నికల నివేదికలను త్వరితగతిన అందించాలని ఆదేశించారు.

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో జేసీ సమావేశం :** పట్టణంలో తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జేసీ కేతన్‌గార్గ్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అన్ని అనుమతులు, ఖర్చులు, క్లెయిముల పరిష్కారం గూర్చి వివరించారు. ఎంసీసీ అమలు పకడ్బందీగా అమలు జరుగాలని ఇందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో ఈఆర్వో శిరీష, తహశీల్దార్లు శ్రీనివాసులు, దస్తగిరి, మహమ్మద్ రఫీ, హరినాథ్, రత్నరాధిక, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మునీంద్ర, సీనియర్ సహాయ కులు హరిప్ర సాద్, వైసీపీ నాయకులు ఏ.సి.ఎర్రిస్వామి, టీడీపీ నాయకులు ఎన్.విజ యభాస్కర్, మోపిడి గోవిందు, కాంగ్రెస్ నాయకులు సోనియా శీనా, సుధాకర్, ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్

# వజ్రకరూరులో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థుల ప్రచారం

## -ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించిన వై.విశ్వేశ్వరరెడ్డి, యం.శంకర్‌నారాయణ

## -ప్రచారంలో పార్టీ అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఏడీసీసీబీ ఛైర్మెన్ లిఖిత

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త

వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ అసెంబ్లీ, అనంతపురం పార్లమెంటు అభ్యర్థులు వై.విశ్వేశ్వరరెడ్డి, మాలగుండ్ల శంకర్ నారాయణ మంగళవారం మధ్యాన్నం వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఏడీసీసీ బ్యాంకు ఛైర్మెన్ లిఖిత తదితరులతో కలిసి ఉరవకొండ నియోజక వర్గంలోని వజ్రకరూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు గ్రామానికి చేరుకోగానే పార్టీ శ్రేణులు, అభిమానులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఇరువురు అభ్యర్థులు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ళ వైఎస్సా ర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. పార్టీలు, రాజకీయాలు చూడకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా సీయం జగన్ అందరికీ పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోనలిసా, ఎంపీపీ రమావత్ దేవిబాయి, స్థానిక వైఎస్సా ర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



వై.విశ్వేశ్వరరెడ్డి, యం.శంకర్ నారాయణకు గజమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం



ఇంటంటి ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థులు

# జిల్లాలో ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకూడదు

## - జిల్లా, మున్సిపల్‌స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, మార్చి 26 ప్రభాతవార్త

జిల్లాలో వేసవికాలంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వేసవిలో తాగునీటి సరఫరా కోసం కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో తాగునీటి ఎద్దడి నివారణకు యాక్షన్ ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇందుకు సంబంధించి అడిగిన వెంటనే నిధులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు సంబంధించి ఎలాంటి పరిస్థితి ఎదురైనా నిత్యం అప్రమత్తంగా వుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తాగునీటి పనులు ఏవి పెండింగ్‌లో వుంచరాదన్నారు. అనంతపురం, గుంతకల్లు, తాడిపత్రి, రాయదుర్గం, గుత్తి, కళ్యాణదుర్గం మున్సిపాలిటీల పరిధిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. ఆయా మండలాల్లో అవసరమైన చోట చేతిపంపుల మరమ్మతులు చేపట్టాలని, గ్రామ పంచాయతీల్లో అమలవుతున్న ఎస్‌విఎస్, ఎంపిడబ్ల్యుఎస్, ఎంవిఎస్, తదితర స్కీంల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన మరమ్మతులను వెంటనే చేపట్టాలన్నారు. జల్‌జీవన్ మిషన్ కింద చేపడుతున్న పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. వేసవికాలంలో నిత్యం అప్రమత్తంగా వుంటూ ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

**జిల్లా, మున్సిపల్ స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలి :** తాగునీటి సమస్యల కోసం జిల్లా కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. కంట్రోల్ రూమ్‌కు వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మున్సిపాలిటీల్లో కూడా ఈ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి ఫోన్ నెంబర్లపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. తాగునీటి సమస్య వుందని, పైపులైన్ మరమ్మతులు తదితర సమస్యల కోసం ఫిర్యాదు వచ్చినా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలోన నీటి వృధాపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. లీకేజీలు వున్న చోట వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి తాగునీటి సరఫరాకు సంబంధించి ఏమైనా మరమ్మతులు వుంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. వేసవిలో ఎలాంటి డయేరియా కేసులు రాకుండా పరిశుభ్రత చర్యలు తీసుకోవాలని, డ్రైన్స్ శుభ్రంగా వుంచాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇహషాన్‌బాష, డిపిఒ ప్రభాకర్‌రావు, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎడి వివేకానందస్వామి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, హెచ్‌ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ శ్రీనాథ్‌రెడ్డి, ఇఇ సతీష్‌రెడ్డి, నగరపాలక సంస్థ ఎస్ఇ రామ్మోహన్‌రెడ్డి, గ్రౌండ్‌వాటర్ డిడి తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



హాజరైన అధికారులు

# సంపద సృష్టించగల సమర్థుడు చంద్రబాబు

## - ఈ ప్రజాదరణ చూస్తుంటే వైసిపి గల్లంతు ఖాయం

## - మాజీ మంత్రి పల్లె సమక్షంలో 200 కుటుంబాలు టిడిపిలోకి చేరిక

ఓబుళదేవరచెరువు, మార్చి 26, ప్రభాతవార్త : సంపదను పంచి ఆ సంపదను సృష్టించగల సృజనాత్మక కలిగిన సమర్థత కలిగిన సవ్యసాచి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ఎస్‌బిఐ మైదనాంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి సమక్షం లో సుమారు 200 కుటుంబాలకు పైగా వైసిపి నుంచి టిడిపిలోకి చేరాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ... జగన్‌మో హన్‌రెడ్డి సంక్షేమం పేరిట ఒ వైపు బటన్ నొక్కి సంక్షేమ పథకాలను విడుదల చేసి మరో వైపు నిత్యావసర సరుకులు, విద్యుత్ చార్జీలు, బస్ చార్జీలు, ఇసుక, సిమెంటు పెంచి ప్రజల నడ్డివిరుస్తున్నా డన్నా రు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలపై 12 లక్షల కోట్లు అప్పుల కుంపటిని పెట్టాడన్నారు. కేవలం సంక్షేమ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందా అన్నారు. సంక్షేమంతో పాటు సంపదను సృష్టించినప ్పడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పు డు రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టించాడన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎనో ్న పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకువచ్చా రన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమను తీసుకువచ్చాం ్నారు. దీంతో ఎంతో మంది యువత ఉపాధి పొందుతున్నారన్నారు. రాష ్టంలో నిత ్యం ప్రజల, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులపై దాడులు పెరిగిపోయా యన్నారు. జగన్ అరాచకపాల నకు అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయ న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎక్కడ చూసినా తెలుగుదేశం పార్టీకి బ్రహ్మ రథం పడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీని బంగాళాఖా తంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పుట్టపర్తి నియోజక వర్గంలో భూ మాఫియా విష సంస్కృతిని తెలిచ్చిన వైసిపి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని చిత్తుగా ఓడించి సైకిల్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి మాట్లాడు తూ... చంద్రబాబు నాయుడు నాకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చాడు అంటే ఈ ప్రాంత ప్రజలే కారణం అన్నారు. మా కుటుంబంపై విశ్వాసంతో ఐవిఆర్ ఎస్‌ఎల్ సర్వే ద్వారా 87 శాతం మంది మద్దతు తెలపడంతో ఎంతో ఉద్విగ్నతకు గురయ్యానన్నారు. నాపై నమ్మకంనాపై మీరు చూపిస్తున్న ఆదరభిమానాలు ఎన్నటీ మరవలేనన్నారు. మామ పల్లె రఘునాథరెడ్డిపై ఈ ప్రాంత ప్రజలు పెట్టుకున్న అభిమానానికి శిరస్సు వంచి వందనాలు చేస్తున్నానన్నారు. పల్లె రఘునాథరెడ్డి కోడలుగా రావడం నేను చేసుకున్న అదృష్టం అన్నారు. ఎమి ఇచ్చినా మా రుణం తీర్చుకోలేనిది అన్నారు. ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. అనంతరం వైసిపి నుంచి బొడ్డు జయన్న, శివశంకర్‌రెడ్డి, తోల్ల నరసిం హులు, మామిళ్ల కుంట్లపల్లి, దిగువ పల్లి, మణుకువారిపల్లి, గాజుకుం టపల్లి, నారాప్పగారిపల్లికి చెందిన పలు కుటుంబాలు టిడిపిలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారికి టిడిపి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె, జనసేన ఇన్‌చార్జ్ పత్తి చంద్రశేఖర్, పల్లె క్రిష్ణకిశోర్‌రెడ్డిలు టిడిపి కండువాలు వేసి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అంతకు ముందు పోలీస్ స్టేషన్ నుం చి టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన మండల కన్వీనర్లు జయచంద్ర, రంగారెడ్డి, ఈశ్వర్, మాజీ జడ్పీటిసి పిట్టా ఓబుళరెడ్డి, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, రాష్ట్ర బిసి సెల్ జెరిపిటి అంజినప్ప, రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ ఎల్‌ఐసి నరసింహులు, రైతు సోషల్ మీడియా కోఆర్డినైటర్ జాకీర్ అహమ్మద్, జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బడిశం రామాంజినేయులు, మైనార్టీ సెల్ కార్యదర్శి మండోజి ఆరీఫ్‌ఖాన్, మైనార్టీ సెల్ కన్వీనర్ షాను, టిఎన్‌టియుసి నిజాం, నియోజకవర్గ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, తుమ్మల మహబూబ్‌బాష, ఐటిడిపి షానవాజ్, తెలుగు యువత కొండే ఈశ్వరయ ్య, పార్లమెంట్ తెలుగు యువత జయ చంద్రారెడ్డి, తెలుగు యువత గంగాధర్, మండల మహిళా అధ్యక్షురాలు మస్తానమ్మ, సర్పంచ్‌లు శంకర్‌రెడ్డి, రేణుకాబాయి, అఖిలా, పాలమ్మ, జ్యోతి టిడిపి నాయకులు సాకివేల శ్రీనివాసులు, చౌట క్రిష్ట, గంటా శ్రీనివాసులు, సాంబశివారెడ్డి, అంజన్‌రెడ్డి, రఘునాథరెడ్డి, గిరినా థ్‌రెడ్డి, చంద్రాయుడు, రాంశెట్టి, ఇర్షాద్, సాదీ నాగరాజు, అబ్లూహుసేన్, కంచి సురేష్, సుధాకర్‌రెడ్డి, రామానాయుడు, నరసింహరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలిగా వెళుతున్న టిడిపి అభ్యర్థి సింధూరరెడ్డి



టిడిపిలోకి చేరిన వారితో పల్లె

# రాష్ట్రంలో ప్రజల ఆస్తులకు రక్షణ లేదని చంద్రబాబు మాట్లాడటం హాస్యాస్పదం

## -రికార్డు మార్చి భూ ఆక్రమణలకు జీఓలు ఇచ్చిన చంద్రబాబు హయాంలోనే

## -సమగ్ర భూసర్వేతో భూ యజమానులకు శాశ్వత హక్కులు కల్పిస్తోంది జగన్

## -విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్సీ, ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజల ఆస్తులకు రక్షణలేదని ప్రతిపక్షనేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన నియోజకవర్గం కుప్పం పర్యటనలో విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. చంద్రబాబు ముఖ్యమంత్రి ఉన్న సమయంలో భూమి, పట్టాదారు పాసుపుస్తకాల హక్కుల సవరణ చట్టం 2016ను సవరించారని భూమి రిజిస్ట్రేషన్ చేసే సమయంలో పట్టాదార్ పాసు పుస్తకాలు, టైటిల్ డీడ్ అవసరం లేదని పేర్కొన్నారు.

రిజిస్ట్రేషన్ అథారిటీ టైటిల్ డీడ్, పాస్ బుక్కు లు ఏవీ అవసరం లేకుండా లావాదేవీలు సమయంలో కేవలం డాటాలో 1బి అడంగల్ ఉంటే అటువంటి భూములను రిజిస్ట్రేషన్ చేసుకొనే సదుపాయాన్ని కల్పిస్తూ ఆ యొక్క చట్టానికి జీఓ నంబర్ 229ను తేదీ: 01-06-2016 ద్వారా సవరణ చేశారని వివరించారు. తద్వారా రైతు యొక్క లేదా భూ యజమాని యొక్క పేర్లను అక్రమంగా వెబ్ ల్యాండ్ రికార్డుల్లో తొలగించి అడ్డగోలుగా తమ పేర్లను ఎక్కించుకొని భూములు క్రయవిక్ర యాలు చేసుకునే ఒక పెద్ద కుంభకోణానికి తెర తీసారని విమర్శించారు. వై.ఎస్.జగనో ్మ హన్ ొడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత 2023 నవంబర్ 17న ఏలూరు జిల్లా నూజివీడులో జరిగిన ర్యాలీలో 35.45 లక్షల ఎకరాల విస్తీర్ణంలో 20.24 లక్షల మందికిపైగా రైతులకు యాజమాన్య పట్టాలు అందజే శారన్నారు. చంద్రబాబు వైఖరి చూస్తుంటే దొంగే దొంగ దొంగ అని అరిచినట్టు ఉందని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఎద్దేవా చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

# ఎన్నికల నియమావళి అతిక్రమణలు జరుగకుండా గట్టి నిఘా..!

## -నియోజకవర్గ కేంద్రంలో 24 గంటలు పనిచేసే కమాండ్ కంట్రోల్ రూమ్‌లు - 69 ప్రైవేటు ఆయుధాలు పోలీస్ స్టేషన్లలో అప్పగింత, 179 మంది బైండోవర్ - విలేఖరుల సమావేశంలో జాయింట్ కలెక్టర్, ఉరవకొండ ఆర్ఓ కేతన్‌గార్గ్

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అతిక్రమణలు జరుగకుండా నియోజకవర్గ వ్యాప్తంగా గట్టి నిఘా ఏర్పాటు చేయ డం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్, ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్ తెలిపారు. పట్టణంలోని తన కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలుకై నియోజకవర్గ కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి ఎంఎంయు, సీఆర్‌యు, ఎఫ్‌ఎంయు, ఈఎంయు, ఎస్‌డబ్ల్యూపీయు మోదలైన వాటి పర్యవేక్షణకు ఇంచార్జులను నియమించి 24 గంటలు షిఫ్టుల వారిగా పనిచేయిస్తున్నామన్నారు. ఇప్పటివరకు ప్రైవేటు వ్యక్తుల నుండి 63 ఆయుధాలను స్వాధీనం చేసుకొని ఆయా పోలీస్ స్టేషన్లలో అప్పగించడం జరిగింద న్నారు. 179 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని, అనుమతులు, సరైన రికార్డులు లేకుండా తరలిస్తున్న 5.82 లక్షల రూపాయలను సీజ్ చేయడం జరిగిందన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లోని 776 వాల్ రైటింగులు, పోస్టర్లు, బ్యానర్లు, ఇతరత్రా వాటిని తొలగించడం జరిగిందన్నారు. అదేక్రమంలో 548 చోట్లగా వివిధ పార్టీలకు చెందిన ప్రచార అంశాలపై రంగులు పూయించడం జరిగిందని, ప్రైవేటు స్థలాల్లో 60 చోట్ల పోస్టర్లు, 95 బ్యానర్లు, 244 ఇతరత్రా వాటిని తొలగించామ న్నారు. ఇంటింటి ప్రచారానికి 18 అనుమతులు జారీ చేశామని, లౌడ్ స్పీకర్లు పెట్టుకోవడానికి ఐదింటికి, ఒక ప్రచార వాహనానికి కూడా అనుమతిచ్చా మన్నారు. 13 హోర్డింగుల ఏర్పాటు కు అనుమతిచ్చామన్న జేసీ తొమ్మిది దరఖా స్తులను తిరస్కరించడం జరిగిందన్నారు. తాత్కాలిక పార్టీ కార్యాలయం ఏర్పాటు కోసం వచ్చిన ఒక దరఖాస్తును తిరస్కరించినట్లు జేసీ కేతన్‌గార్గ్ వివరించారు.



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్, ఆర్వో కేతన్‌గార్గ్